<u>రండి మార్పు దిశగా అడుగులేద్దాం... జన చైతన్యయాత్రను విజయవంతం చేద్దాం</u>

ఐదు కోట్ల తెలంగాణ ప్రజలకు నమస్కారాలు...

మీ కష్టాలు తెలుసుకునేందుకు... మీ బాధలు తెలుసుకునేందుకు నేను మీ దగ్గరకు వస్తున్నా... 6 దశాబ్దాల కల నెరవేరిన సమయంలో తెలంగాణ ప్రజానీకం కష్టాలు నెరవేరుతాయని అందరం కోటి కలలు కన్నాం. అవన్నీ వమ్ము అయ్యాయి. కేసీఆర్ నాలుగేళ్ల పాలనలో తెలంగాణ సమాజం నట్టేట మునిగింది. అసలు రోగానికి మందు కాకుండా... పైపూత మందుతో ప్రజలను మోసం చేస్తున్న టీఆర్ఎస్  పాలనకు చరమగీతం పాడుదాం. ప్రజా పాలన కోసం భారతీయ జనతా పార్టీకి అవకాశమివ్వాలని కోరుతూ మేం ముందుకు వస్తున్నాం. రండి.. బీజేపీతో చేతులు కలపండి. వచ్చే ఎన్నికల్లో ప్రజా కంటక పాలన నుంచి విముక్తి పొందుతాం... నాతో కలసి ముందడుగేయండి.

కేసీఆర్ సర్కారుపై జనంలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. తెలంగాణలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన బీజేపీ... వచ్చే ఎన్నికల్లో ప్రజలను తీర్పు కోరుతోంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి అపారమైన నిధులను తీసుకురావడమే కాక... గ్రామాల్లో స్వరాజ్యం సిద్ధించేందుకు ఎంతగానో బీజేపీ కృషి చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో  మార్పు నినాదంతో అడుగులు వేస్తున్నాం. కాంగ్రెస్, టీఆర్ఎస్ అవలంభిస్తున్న విధానాలను ఎండగట్టి ప్రజలను జాగృతం చేయడమే లక్ష్యంగా ప్రజా చైతన్య యాత్రను నిర్వహిస్తున్నాం. బీజేపీకి మద్దతుగా అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని ఆహ్వానిస్తున్నాం.

తెలంగాణలో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ  ఆవిర్భవిస్తోంది. ఇందుకోసం నిరంతరం కార్యాచరణతో జనంలో ఉండాలని పార్టీ భావిస్తోంది. ఈ నెల 23 నుంచి యాదగిరి లక్ష్మీనర్సింహ స్వామి ఆశీస్సులో యాదాద్రి- భువనగిరి జిల్లా నుంచి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు యాత్ర ద్వారా జన చైతన్య యాత్రకు శ్రీకారం చుట్టాం.

23న ప్రారంభమైన ఈ జన చైతన్య యాత్ర రాష్ట్రంలోని 31 జిల్లాల్లో విడతల వారీగా కొన సాగుతోంది.

జన చైతన్య యాత్రలో ప్రభుత్వ తీరుపై ప్రజలకు సవివరంగా వివరించేందుకు మేం సన్నద్ధమై వ స్తున్నాం... ముఖ్యంగా నిరుద్యోగులు తీవ్రంగా రగలిపోతున్నారు... వారందరి ఆకాంక్షలు నెర వేర్చడం అది బీజేపీతోనే సాధ్యమవుతుందన్న అభిప్రాయాన్ని మేం ప్రగాఢంగా విశ్వ సిస్తున్నాం. కేసీఆర్ చెప్పేదేదీ చేయరని... మాటలు తప్ప.. చేతలుండవని.. కేవలం ప్ర చారంతోనే వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని చూస్తున్నారన్నది ప్రస్ఫుటంగా క నిపిస్తుంది.  ఇదే విషయాన్ని ఈ సందర్భంగా మేం ప్రజల్లో చర్చించనున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏవిధంగా నెరవేర్చలేదో విడమర్చి చెప్పేందుకే ఈ యాత్ర.

మేధావులు, విద్యార్థులు, రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామ ని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్..తాను ఇచ్చిన హామీని రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ నిలబెట్టుకోలేకపోయారు. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలపై బహిరంగ చర్చకు టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు రావాలి.

నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరు చేసిన తెలంగాణ బిడ్డలను ఈ నాలుగేళ్లలో కేసీఆర్ వంచించారు. కుటుంబ సంక్షేమానికే పరిమితమైపోయారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పిన కేసీఆర్... దళితుడికి ఉపముఖ్యమంత్రి పదవిచ్చి ముణ్ణాళ్ల ముచ్చట చేసిన విషయాన్ని తెలంగాణ దళితులెవరూ మర్చిపోలేదు. మర్చిపోరు కూడా. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన కేసీఆర్... ఆచరణలో వందకు వంద శాతం విఫలమయ్యారు. కోటి ఆకాంక్షలతో ఓట్లేసి గెలిపించిన ప్రజలను కేసీఆర్ నట్టేట ముంచారు. 2019 ఎన్నికల్లో కారు పార్టీకి జనం బుద్ధి చెప్పాలి. కేసీఆర్ పాలనతో ఏ వర్గం కూడా సంతృప్తిగా లేదు. ఉద్యమ సమయంలో ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడిన వారి ఉసురు కేసీఆర్ కు

తగులుతుంది. ఆ కుటుంబాల త్యాగాలతో అధికారంలోకి వచ్చి... ఇప్పుడు వారిని అనాథలను చేశారు.

తెలంగాణలో ఈ నాలుగేళ్లు ప్రజలను అష్టకష్టాలు పెట్టిన కేసీఆర్... వారి కుటుంబంలో మాత్రం నలుగురికి ఉద్యోగాలు  ఇప్పించుకున్నారు. రేపు మాపంటూ ఉద్యోగాల పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్నారు. నాలుగేళ్లుగా ప్రజల బాధలు పట్టని కేసీఆర్... ఈ సంవత్సరం మభ్యపెట్టేందుకు కొత్త నాటకాలాడుతున్నారు. అందులో భాగమే రైతు బంధు పథకం. అది కూడా వ్యవసాయం చేసే రైతులకు ఎంత మాత్రం మేలు కలిగించడం లేదు.  కమలం పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు పూర్తి విశ్వాసం కలిగే చర్యలకు ఆస్కారముంటుందన్నది బీజేపీ పాలిత రాష్ట్రాలను చూస్తే అర్థమవుతుంది.  మద్దతు ధర కల్పించడంతోపాటు... రైతుల ఆత్మహత్యలను నివారించేందుకు శాశ్వత ప్రాతిపదికన సాయమందిస్తాం.

కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణకు కేవలం అప్పులు మాత్రమే మిగిలాయ్. ధనిక రాష్ట్రమంటూ దేశవ్యాప్తంగా ప్రచారం చేసుకుంటూ ప్రజలనూ మోసగిస్తున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు సుమారు రూ. 60 వేల కోట్లు మాత్రమే తెలంగాణ అప్పులుంటే... అవి మూడు రెట్లు పెరిగి రూ. లక్షా 80 వేల కోట్లకు పైగా చేరాయి. తెలంగాణలో ప్రతి పౌరుడు సుమారు రూ. 60 వేల రూపాయల భారాన్ని మోస్తున్నారు. టీఆర్ఎస్  ఈ ఎన్నికల్లో  అపకుండే అది వచ్చే రోజుల్లో మరింత తీవ్రమవుతుందన్నది ప్రజలు గమనించాలి.

కేవలం ప్రచారంలో మాత్రమే సంక్షేమం  కనిపిస్తోంది తప్ప...వాస్తవానికి ప్రజలకు మిగిలింది సంక్షోభమే. గిట్టుబాటు ధర అడిగిన పాపానికి రైతులకు బేడీలు వేసి కటకటాల పాలు చేశారు. మరోసారి కేసీఆర్ కు అధికారమిస్తే... ఇక అంతే సంగతులన్న భావనకు ప్రజలు వచ్చారు. ప్రజల బాధలు చెప్పుకునేందుకు ఉన్న ధర్నా చౌక్ ను సైతం ఎత్తేసి నిరంకుశత్వానికి నిదర్శనంగా కేసీఆర్ పాలన మారింది.

రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తోంది... సింగిల్ విండో కరప్షన్ కేంద్రంగా ప్రగతి భవన్ మారిపోయింది. వేల కోట్ల రూపాయల వెనకేసుకునే ప్రాజెక్టులకు మాత్రమే బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నారు... ఇసుక మాఫియాకు టీఆర్ఎస్ ప్రభుత్వం కొమ్ముకాస్తోంది. ప్రాజెక్టుల పేరుతో అవినీతి పారుతోంది... మిషన్ భగరీథ నల్లాల్లో కమిషన్‌లు వస్తున్నాయ్... భజనగణం పాలకులై... ప్రజలు ప్రేక్షకులుగా మిగిలి... కష్టాలు కన్నీళ్లు దిగమింగుతున్నారు. నాడు ఉద్యమానికి దన్నుగా నిలిచిన బహుజన దళిత సంఘాలన్నీ ఇప్పుడు ఎంతో గోస ప డుతున్నాయి. సీఎం అపాయింట్‌మెంట్ సైతం లభించడం లేదంటూ నాటి ఉద్యమ వీరులు వాపోతున్నారు. కోదండరామ్, మంద కృష్ణ లాంటి నేతల ప్రకటనలే ఇందుకు నిదర్శనం. ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు పడరాని పాట్లు పడటం ఒకెత్తైతే..... ఈ నాలుగేళ్ల కేసీఆర్ పాలనలో ప్రతిఒక్కరూ ప్రత్యక్ష నరకం అనుభవించడం మరో ఎత్తుగా త యారైంది.

మరోవైపు కుటుంబ పాలన, రాచరికం, నియంతృత్వం కాంగ్రెస్ పార్టీకి పర్యాయ పదాలుగా మారాయి. సిద్ధాంతాలు విడిచి, విభేదాలు మరచి అవినీతిపరులంతా ఒక్కచోట చేరుతున్నారు... కేవలం బీజేపీని గద్దెనెక్కకుండా చేయాలన్న కుట్రలు కర్ణాటకలో మనం కళ్లారా చూశాం. కర్ణాటకలో చావుదప్పి కన్నులొట్టబోయిన కాంగ్రెస్ పార్టీ... అప్పటి వరకు ప్రత్యర్థిగా ఉన్న జేడీఎస్‌తో అవగాహన కుదుర్చుకోవడం... సిగ్గులేని రాజకీయాలకు పరాకాష్ట. విపక్షాల లక్ష్యం ఒక్కటే. ఏం చేసైనా... కేంద్రంలో బీజేపీ సర్కారును మరోసారి అధికారంలోకి రాకుండా చేయడమే. ప్రజల కోసం సుస్థిర పాలన అందిస్తున్న అభినవ సర్దార్ నరేంద్ర మోదీపై నీతిమాలిన రాజకీయం పొత్తు పేరుతో రంకెలేస్తున్నాయ్. మోదీని గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఒక్కటై పావులు కదుపుతున్నాయ్. అయితే వీరి ఆటలేవీ సాగబోవు. అన్ని పార్టీలు కాంగ్రెస్ తాను ముక్కలేనని స్వాతంత్ర్యం తర్వాత పరిణామాలు రుజువు చేస్తున్నాయి. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా దశబ్దాల పాటు పోరాడిన కమ్యూనిస్టులు రాహుల్ భజన చేస్తుంటే... కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పుట్టిన టీడీపీ ఆ పార్టీ గూటికి చేరుతున్నాయి. దేశాన్ని రెండు ముక్కలు చేయాలని చూసే విభజన రాజకీయాలకు ఏపీ

సీఎం చంద్రబాబు మద్దతివ్వడం శోచనీయం. ఎవరెన్ని కుప్పిగంతులేసినా... ప్రధాని మోదీ ముందు వారి ఆటలు సాగవు గాక సాగవు.

కాంగ్రెస్ అంటేనే మోసం.... కాంగ్రెస్ అంటేనే వంచన.... కాంగ్రెస్ అంటేనే కుంభకోణాలు.... కాంగ్రెస్ అంటేనే అవకాశవాదమన్నది ప్రజా చైతన్య యాత్రలో ప్రజల దృష్టిలోకి తీసుకెళ్లేందుకే ఈ ప్రయత్నం. తెలంగాణలో టీఆర్ఎస్ తో ఢీకొనే సత్తా బీజేపీకి మాత్రమే ఉందని చాటి చెప్తాం. ఓవైపు టీఆర్ఎస్ పార్టీని మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయాల కోసం వాడుకుంటే... ఇప్పుడు అదే స్వార్థంతో కేసీఆర్ మజ్లిస్ పార్టీని చేరదీస్తున్నారు. మైనార్టీలకు రిజర్వేషన్ల పేరుతో టోపీ పెడుతున్నారు.

నాలుగేళ్ల మోదీ పాలనలో దేశం అన్ని విధాలా అభివృద్ధి సాధించిందని.... ప్రపంచంలో భారత కీర్తి పతాక రెపరెపలాడిన విషయాన్ని గుర్తించాలి. బీజేపీ పాలనలో రాష్ట్రాలు అభివృద్ధికి దిక్సూచిగా మారాయి. తెలంగాణలోనూ కాషాయదళానికి ఒక్క అవకాశమిస్తే... సత్తా చూపిస్తుంది. తెలంగాణ కమలం జెండా ఎగురేస్తే.. బడుగు, బలహీన వర్గాలకు ఆశాదీపంగా బీజేపీ నిలుస్తోంది. ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది... నాలుగేళ్ల టీఆర్ఎస్ పాలన... ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనకు ఎంత మాత్రం భిన్నంగా లేదు... వచ్చే ఎన్నికల్లో అక్రమాలు, కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడేలా ప్రజలను కార్యోన్ముఖులను చేయాలని మీ చెంతకు వస్తున్నా... జన చైతన్య యాత్రలో మీరంతా నాతో కలిసి రండి. తెలంగాణ వికాసానికి కృషి చేద్దాం. మార్పు కోసం కలిసి నడుద్దాం.

**డాక్టర్ కె లక్ష్మణ్, ఎమ్మెల్యే, బిజెపి తెలంగాణ అధ్యక్షులు**

( మార్పు కోసం ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా... )